RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి72 పేజీలు 04 మంగళవారం 26 ఆగస్ట్ 2025




## ఒక్క పోలీసు లేకుండా

# ఓయూకొస్తా

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ఉద్యమాల గడ్డ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేసిన అనంతరం తిరిగి తాను మరోమారు ఓయూకు వస్తానని, ఈ దఫా ఒక్క పోలీసు కూడా వర్సిటీ ప్రాంగణంలో ఉండరని ఆయన ప్రకటించారు.మేరకు డీజీపీ, సిటీ పోలీస్ కమిషనర్ లకు ఇప్పుడే ఆదేశాలు జారీ చేస్తున్నానని ఆయన తెలిపారు. రేవంత్ నోట నుంచి ఈ వ్యాఖ్య వినిపించగానే ఓయూ విద్యార్థుల నుంచి పెద్ద పెట్టున హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.



# ఒత్తిడి పెరిగినా భరిస్తాం

మన సాక్షి గొంతుక డెస్క్ మనపై ఒత్తిడి పెరుగొచ్చు.కానీ, మనం దాన్ని భరిద్దాం' అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ నెల 27 నుంచి భారత్ వస్తువులపై అమెరికా 50% సుంకాలు అమల్లోకి రానున్న నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ప్రధాని మోదీ సోమవారం గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో పలు పథకాలను ప్రారంభించి.. రోడ్‌షో నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. రైతులు, పశు పోషకులు, చిన్న పారిశ్రామికవేత్తల ప్రయోజనాల విషయమై రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఎవరి పేర్లు ప్రస్తావించకుండానే ఆర్థిక ప్రయోజనాల చుట్టూ ప్రపంచ రాజకీయాలు తిరుగుతున్నాయన్నారు. రక్షణ, శక్తికి మారుపేరుగా నిలిచిన 'సుదర్శన చక్రధారి శ్రీకృష్ణుడు.. జాతీయోద్యమంలో రాట్నంపై నూలు వడికి స్వదేశీ దుస్తులు వాడాలన్న మహాత్మాగాంధీ బాటలో భారత్ సాధికారత సాధించిందని మోదీ చెప్పారు.



## గోడ దూకి పారిపోయిన

# ఎమ్మెల్యే అరెస్ట్

మన సాక్షి గొంతుక డెస్క్ తృణముల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే జిబాల్ కృష్ణ సాహాను ఎన్ఫోర్స్మెంట్ డైరె క్టరేట్ అధికారులు అరెస్ట్ చేశారు. పశ్చిమ బెంగాల్ స్కూల్ రిక్రూట్మెంట్ కుంభకోణం మనీ లాండరింగ్ కేసులో విచారిస్తున్న సమయంలో ఎమ్మెల్యే గోడదూకి పారిపోయారు.దీంతో ముగ్గురు సీఆర్పీఎఫ్ సిబ్బంది అతడిని వెంబడించి పట్టుకున్నారు.అనంతరం విచారణ కొనసాగిస్తుండగా అలాగే సాక్ష్యాలను నాశనం చేయడానికి తన మొబైల్ ఫోన్‌లను డ్రైనేజీలో పడేశారు. అయితే, అధికారులు వాటిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. విచారణలో పొంతనలేని సమాధానాలు చెప్పడంతో చివరకు ఆయనను అరెస్టు చేశారు.

# ఉచిత బస్సులకు లైవ్ ట్రాకింగ్




మన సాక్షి గొంతుక డెస్క్ స్త్రీ శక్తి పథకం కింద నడిపే బస్సులకు వెనుకా... ముందు భాగాన బోర్డులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తంగా 8,458 స్త్రీ శక్తి బస్సులకు బోర్డులు పెట్టాలని చెప్పారు. సీట్లకోసం పోటీ పడితే.. ఆర్టీసీ సిబ్బంది సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. ఇప్పటి వరకు ప్రయాణికులతో ఆర్టీసీ సిబ్బందికి ఎలాంటి ఘర్షణ వాతావరణం తలెత్తలేదని ఆర్టీసీ ఎండీ తెలిపారు. రెండు, మూడు రోజుల్లో గుంటూరు డిపోలో స్త్రీ శక్తి బస్సుల లైవ్ ట్రాకింగ్ విధానాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపడతామని... ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి బస్సులకు లైవ్ ట్రాకింగ్ విధానాన్ని ప్రవేశపెడతామని అధికారులు చెప్పారు. లైవ్ ట్రాకింగ్ విధానం అమల్లోకి వస్తే.. బస్సుల వేళలు తెలుసుకుని.. ఆ మేరకు తమ ప్రయాణ సమయాలను మహిళలు ఫిక్స్ చేసుకుంటారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు.



## మిమ్మల్ని వదిలిపెట్టే

# ప్రసక్తే లేదు

మన సాక్షి గొంతుక డెస్క్ ఎన్నికల్లో ఓడిపోతామని భయంతో.. బీసీల సమస్య అడ్డం పెట్టుకొని అది తేలేవరకు ఎన్నికలు జరపమని మోసం చేసే ప్రయత్నం చేస్తే.. తప్పకుండా తెలంగాణలో ఉన్న బీసీ సమాజం మిమ్ముల్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు.

# ఉస్మానియా వర్సిటీని అభివృద్ధి చేస్తా




మన సాక్షి గొంతుక డెస్క్ ఉస్మానియా వర్సిటీ అనే పదం తెలంగాణకు ప్రత్యామ్నాయమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ రెండు అవిభక్త కవలలు లాంటివన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారుపీవీ నరసింహారావు, చెన్నారెడ్డి, జైపాల్‌రెడ్డి, ఉస్మానియా వర్సిటీ నుంచి వచ్చిన వారే. తెలంగాణలో ఏదైనా సమస్య వచ్చినా, ఉద్యమానికి పురిటిగడ్డ ఉస్మానియా వర్సిటీయే. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పింది ఉస్మానియానే. యాదయ్య.. తెలంగాణ కోసం అమరులయ్యారు. ఈ వర్సిటీ ఐపీఎస్, ఐఏఎస్‌లను అందించింది. ఈ వర్సిటీకి గొప్ప చరిత్ర ఉంది. వందేళ్లలో ఓయూకు వీసీగా దళితుడిని నియమించింది కాంగ్రెస్ ప్రభుత్వమే. సుప్రీంకోర్టుకు వెళ్లి కోదండరామ్ ఎమ్మెల్సీ ఎన్నికను అడ్డుకున్నారు. మరో 15 రోజుల్లో ఆయన ఎమ్మెల్సీ అవుతారు. గత పాలకులు కుట్రపూరితంగా ఓయూను నిర్వీర్యం చేయాలని చూశారు.



## కాంగ్రెస్ ఎంపీలు

# దొంగ ఓట్లతో గెలిచారా....

మన సాక్షి గొంతుక డెస్క్ లోకసభ ఎన్నికల్లో ఓట్ చోరీ జరిగిందనే అంశాన్ని ఇక్కడ రామ్ చందర్‌రావు ప్రస్తావించారు. మరి కాంగ్రెస్ ఎంపీలు సైతం దొంగ ఓట్లతో గెలిచారా? అంటూ ప్రశ్నించారు. ' ముస్లింలకు రిజర్వేషన్‌లు పెంచి బీసీల రిజర్వేషన్‌లు తగ్గించే కుట్ర కాంగ్రెస్ చేస్తోంది. రాష్ట్రంలో కృత్రిమ యూరియా కొరతకు కాంగ్రెస్ కుట్రలు చేస్తుంది.దీనిపై మంత్రులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, సృష్టిస్తున్న కృత్తిమ కొరత. రాష్ట్రం లో కాంగ్రెస్ నేతలు యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. యూరియా సమస్య పై కాంగ్రెస్ పార్టీ రైతులను రెచ్చ కొడుతుంది. ఓటమి భయం తో.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం భయ పడుతుంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తోడు దొంగలు..ఈ రెండు పార్టీలకు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదు. పసుపు బోర్డు నిజామాబాద్ లో ఏర్పాటు చేయటం మామూలు విషయం కాదు' అని రామ్ చందర్ రావు స్పష్టం చేశారు.

మన సాక్షి
గొంతుక
మంగళవారం 26 ఆగస్ట్ 2025






## రెండో విడత జనహిత పాదయాత్ర

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజురెండో విడత జనహిత పాదయాత్రలో భాగంగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో చొప్పదండి నియోజకవర్గ పరిధిలోని గంగాధర మండలంలోని వెంకటయ్యపల్లి గ్రామంలోని ఎల్ కె గార్డెన్స్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మరియు గౌరవ మంత్రివర్యులు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## తుది మెరుగులు దిద్దుకుంటున్న ఖైరతాబాద్ గణేష్....



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 25 హైదరాబాద్ బాలగంగాధర్ తిలక్ ప్రేరణతో సింగరి శంకరయ్య 1954లో ఖైరతాబాద్ లోని ఆలయంలో మొదట ఒక్క అడుగు గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. నిర్మించిన విగ్రహం ఎత్తు 2014 వరకు ప్రతి సంవత్సరం ఒక అడుగు చొప్పున పెరిగి అది 60 అడుగులు చేరుకుంది. హుస్సేన్ సాగర్ కు వెళ్లే మార్గం యొక్క పరిమితులు మరియు పర్యావరణ సమస్యల కారణంగా ఈ పరిణామం తర్వాత తగ్గించబడింది. 2019లో విగ్రహం యొక్క శిఖర ఎత్తు 61 అడుగులు తద్వారా ఆ సంవత్సరం భారతదేశంలోనే ఎత్తైన గణేష్ విగ్రహంగా ప్రసిద్ధిగాంచింది. ఈ ఉత్సవ కమిటీ ఎప్పుడూ వినూత్నంగా ఉంటుంది 2020లో మట్టితో పర్యావరణం అనుకూల గణేష్ విగ్రహాన్ని తయారు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ పై ఈ కమిటీ దృష్టి సారించింది. ఈ క్రమంలోనే ఈ సంవత్సరం మహాగణపతి నేత్రాలకు సోమవారం శిల్పి రాజేంద్రన్ తుదిమెరుగులు దిద్దారు.నాలుగు నెలలుగా విగ్రహా తయారీకి కృషి చేసిన కార్మికులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రానికి గణనాథుడికి చుట్టుకట్టిన కర్రలు తొలగించి ఆగమన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఖైరతాబాద్ మహాగణపతి ఉత్సవ కమిటీ సభ్యులు వెల్లడించారు. బుధవారం 27 నుండి ఖైరతాబాద్ గణేష్ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

## ఓ బి సి అడ్వైజరీ కమిటీ మెంబర్ గా కంచ ఐలయ్య...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 25 హైదరాబాద్ ఓబీసీ ఐడియాలజీ అడ్వైజర్ కమిటీని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ కమిటీకి ప్రొఫెసర్ సుదాన్ష్ కుమార్ కు జాతీయ కన్వీనర్ గా బాధ్యతలు అప్పజెప్పింది. ఈ మేరకు ఈ కమిటీ చైర్మన్ అనిల్ జైహింద్ ఉత్తర్వులు జారీ చేశారు. దాదాపుగా 23 మంది సభ్యులతో ప్రకటించిన అడ్వైజర్ కమిటీలో తెలంగాణకు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ కంచ ఐలయ్యకు సభ్యుడిగా చోటు కల్పించింది. ప్రొఫెసర్ కంచ ఐలయ్య ఓబిసి సిద్ధాంతాన్ని గుర్తించిన కాంగ్రెస్ అధినాయకత్వం ఈ కమిటీలో అతనికి సభ్యుడుగా చోటు కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా కంచ ఐలయ్య 5 అక్టోబర్ 1952 లో జన్మించారు ఒక భారతీయ రాజకీయ సిద్ధాంతకర్తగా రచయితగా మరియు దళిత హక్కుల కార్యకర్తగా అతనికి మంచి పేరు ఉంది. అతను ఉస్మానియా యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ మాజీ ప్రొఫెసర్ మరియు మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీలో సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్ క్లూజివ్ అండ్ ఇన్ క్లూజివ్ పాలసీకి డైరెక్టర్ గా ఉన్నారు. ఓబిసి అడ్వైజర్ కమిటీ మెంబర్ గా కంచె ఐలయ్య కాంగ్రెస్ పార్టీ స్థానం కల్పించడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేశారు.



## అదుపు తప్పిన కాజిపల్లి ఆర్ డి పి ఎల్ కంపెనీ బస్సు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 25 హైదరాబాద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం షాపూర్ నగర్ ఆదర్శ్ బ్యాంక్ ముందు కాజిపల్లి ఆర్డీపీఎల్ కంపెనీకి చెందిన ప్రైవేట్ బస్సు అదుపుతప్పింది. డ్రైవర్ నిద్ర మత్తు కారణంగా బస్సు అదుపుతప్పి కల్వర్టులోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో టూ వీలర్ వాహనదారుడు తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి స్థానికులు తరలించారు. ఈ ప్రమాదంతో బాలానగర్ నుండి మెదక్ కు వెళ్లే రూట్ మొత్తం తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సంఘటన తెలుసుకున్న జీడిమెట్ల పోలీసులు ప్రమాదం జరిగిన ప్రాంతానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మీడియాకు తెలిపారు.



## బీసీలకు ఆరాధ్యుడు బీపీ మండల్

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 25 హైదరాబాద్ బీసీలకు ఆరాధ్యుడు బిందెశ్వరి ప్రసాద్ మండల్ అని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు సోమవారం నాడు ఆయన మేడ్చల్ జిల్లా షాపూర్ నగర్ బీసీ కార్యాలయంలో జరిగిన బిపి మండల్ 127వ జయంతి సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తూ.బీసీ రిజర్వేషన్ పితామహుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి మాజీ జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ బిందెశ్వరి ప్రసాద్ మండల్ బీసీలకు తగు రీతిలో న్యాయం చేశాడని, మండల్ కమిషన్ అనేది కేవలం ఒక నివేదిక మాత్రమే కాదని, అది అణగారిన వర్గాలలో ఆత్మవిశ్వాసం నింపిందని మండల ఉద్యమం రాజకీయాలలో ఒక నిశ్శబ్ద విప్లవమని, అందువల్లనే శూద్ర కులాలవారు పార్లమెంటు సభ్యులుగా శాసనసభ్యులుగా శాసనమండలి సభ్యులుగా మాత్రమే కాకుండా అనేక రాష్ట్రాలకు వారు ముఖ్యమంత్రులు కాగలిగారని ఆయన అన్నారు.బీపీ మండల్ తను చేసిన 40 సిఫారసులలో ఇప్పటికీ 39 సిఫారసులు అమలు కాలేదని కేవలం ఒక సిఫారసు మాత్రమే అమౌలవుతుందని అదీ కూడా అరకొరగానే అమలవుతుందని దాని పర్యవసానమే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలకు 27 శాతం రిజర్వేషన్ అమలవుతుందని, బీపీ మండల జయంతి సందర్భంగానైన, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వైద్యం ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఇవ్వాలని ఆయన కోరారు.ఆయన వెంట మేడ్చల్ జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, చిలక రాజు శ్రీను పరికె భరత్ ఉన్నారు.



## జీడిమెట్ల బ్యాంక్ కాలనీ నూతన కార్యవర్గం ఏర్పాటు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక ఆగస్టు 25 హైదరాబాద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల డివిజన్ బ్యాంక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. నూతన అధ్యక్షులుగా జి సుధాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ కుమార్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు నూతన సభ్యులు సోమవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నీ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె పి వివేకానంద్ నూతన కార్యవర్గ సభ్యులకు అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ కాలనీ వెల్ఫేర్ కాలనీ వాసులతో పాటు నూతన అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




## రేషన్ డీలర్ లకి రావాల్సిన కమిషన్ వెంటనే చెల్లించాలి.

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగష్టు 25 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రం లో రాష్ట్ర రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు కమిషన్ రానున్నది డీలర్లు అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నాము.డీలర్ల కమిషన్ త్వరగా విడుదల చేయలని తెలంగాణ రాష్ట్ర 17. 200 మంది రేషన్ డీలర్లు వున్నారు ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా డీలర్లు 2025 ఏప్రిల్ మే నెల వారి బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఆ తర్వాత 2025 జూన్ జూలై ఆగస్టు మూడు నెలల బియ్యము ప్రజలకు ప్రభుత్వ ఆదేశాల అనుసారంగా ఉదయం 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేయడం జరిగింది.ప్రభుత్వం గత ఆరు నెలలుగా రేషన్ కార్డు డీలర్లకు కమిషన్ విడుదల చేయడం లేదు. ఏ నెల కమిషన్ ఆన్లైన్లోనే డీలర్ల ఖాతాలో జమ చేయని కారణంగా రేషన్ డీలర్లమైన మేము ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము అప్పుల పాలవుతున్నాము.కావున మా యందు దయ తలంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రేషన్ కార్డు డీలర్లకు ఇచ్చే కమిషన్ వేరువేరుగా కాకుండా పాత పద్ధతిలోనే రాష్ట్ర ప్రభుత్వ కలసి హాలో డీలర్లకు కమిషన్ ఒకేసారి వారి వారి ఖాతాల్లో జమ చేయలని గొల్లపెల్లి తాసిల్దార్ కు వినతి ఇవ్వడం జరిగింది మా ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు నర్సాపురం రవీందర్, కార్యదర్శి విజయ్, రేషన్ డీలర్ బుర్ర ఆంజనేయులు, పెద్ది సాంబయ్య, మల్లారెడ్డి, గంగయ్య, రమేష్, గంగాధర్, గజంగి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో కి వినతి పత్రం ఇచ్చిన బిజెపి నాయకులు

మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా, మందమర్రిభారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో మందమర్రి ఎమ్మార్వోకి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ 2009 వ సంవత్సరంలో శంకుస్థాపన చేసినటువంటి లెదర్ పార్క్ ఇప్పటివరకు కూడా పూర్తి చేయక ఎలాంటి అభివృద్ధి లేక 25 ఎకరాల స్థలంలో నిర్మాణం చేసి పదివేల మందికి జీవన ఉపాధిగా ఉండాల్సిన లెదర్ పార్కును అభివృద్ధి చేయక పోవడం వలన ఆ యొక్క స్థలం కబ్జాకు గురి అయ్యే అవకాశం ఉంది కాబట్టి లెదర్ పార్క్ ని తొందరగా నిర్మాణం పూర్తి చేసి స్థానికంగా ఉన్న ప్రజలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు మరియు



మందమరి మున్సిపాలిటీ పరిధిలో సింగరేణి రిటైర్డ్ కార్మికులు వాణిజ్య వ్యాపారం చేసుకునేవారు గత 40 సంవత్సరాల నుండి స్థానికంగా జీవనం సాగిస్తున్నారు సింగరేణిలో గల అన్ని ఏరియాలకు పట్టాలు మంజూరు చేశారు కానీ మందమరి మున్సిపాలిటీలో మాత్రం ఏ ఒక్కరికి పట్టాలు ఇవ్వలేదు కాబట్టి అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు అలాగే క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఉన్న నీటి సమస్య డ్రైనేజీ సమస్యలతో పాటు ఇండ్ల పట్టాల కోసం డి డి లు కట్టినటువంటి కార్మికులకు, ప్రజలకు, మిగిలిన ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మందమర్రి పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్,మందమర్రి రూరల్ అధ్యక్షుడు జనార్ధన్, క్యాతనపల్లి పట్టణ అధ్యక్షుడు ఠాగూర్ ధన్సింగ్ సీనియర్ నాయకులు అరుముళ్ల పోశం,సంజీవ్ రావు, ది వి దీక్షితులు,మల్యాల రాజమల్లు, బంగారి వేణుగోపాల్, రొడ్డ మోహన్, ప్రధాన కార్యదర్శిలు కర్రావుల వినయ్, కళాధర్ రెడ్డి,వెంకటేష్ ఉపాధ్యక్షులు శనిగారపు శ్రీనివాస్, కూన్సత్ సంతోష్ రామ్, మహిళా నాయకురాళ్లు, ప్రియాంక, రజిత, సంధ్యారాణి, రజిత, రమ్య, సత్యం భాయి గాదె రాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జనహిత యాత్ర కాదు..కాంగ్రెస్ ఖతమయ్యే యాత్ర

## మల్యాల మండల బీజేపీ అధ్యక్షులు గాజుల మల్లేశం.



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ చేస్తున్నది జనహిత యాత్ర....పిచ్చి యాత్ర.కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ ను ఖతం చేసే యాత్ర అనిబిజెపి మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం అన్నారు. ఈ సందర్భంగాబిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు లింగవేణి మాట్లాడుతూ..జగిత్యాల, చొప్పదండి, కరీంనగర్ లో దొంగ ఓట్లు వేయడంవల్లే బండి సంజయ్ గెలిచారనిచెప్పడమంటే కరీంనగర్ ఉమ్మడి ప్రజలను దొంగలని చెప్పడమే. ఉమ్మడి కరీంనగర్ ప్రజలను అవమానించిన మహేశ్ గౌడ్ తక్షణమే కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి.బండి సంజయ్ బీసీ కాబట్టే బీజేపీ అధ్యక్ష పదవి నుండి తీసేశారని మహేశ్ గౌడ్ గతంలో చెప్పిండు.. ఇప్పుడేమో బండి సంజయ్ దేశ్ ముఖ్, దొర అని మాట్లాడుతున్నడు. ఎప్పుడు ఏం మాట్లాడుతున్నడో ఆయనకే అర్ధం కావడం లేదు. బహుశా ఆయనకు మతి భ్రమించినట్లుంది. మహేశ్ గౌడ్ ను ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలి.బిజెపి మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం మాట్లాడుతూ పొద్దున్నే లేస్తే కరీంనగర్ ప్రజలకు ఏం చేయాలని తపించే కరినగరం ముద్దుబిడ్డ బండి సంజయ్. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచి కరీంనగర్ ప్రజలకు వెన్నుపోటు పొడిచిన పార్టీ కాంగ్రెస్. ప్రతి గ్రామ పంచాయతీకి నిధులు తీసుకొచ్చిన ఘనత బండి సంజయ్ దే. మరి కాంగ్రెస్ పార్టీ ఈ 20 నెలల పాలనలో ఒక్క పంచాయతీకైనా నయాపైసా అయినా ఇచ్చిందా? దేశంలో 20 నెలల్లో పంచాయతీలకు ఒక్కపైసా ఇయ్యని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ దే. ఒక్కటంటే ఒక్క పనైనా చేసిందా? ఫలానా పని చేసినం. కరీంనగర్ కు ఇచ్చిన ఫలానా హామీ నెరవేర్చినం అని చెప్పే దమ్ముందా మీకు? మీకు దమ్మూంటే కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధి గత 20 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి.హిందూ ధర్మం కోసం, సనాతన ధర్మం కోసం నిరంతరం పోరాడే పార్టీ బీజేపీ, పోరాడే నాయకుడు బండి సంజయ్. రంజాన్ పండుగలకు, మక్కా పర్యటనకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటే ఎన్నడైనా కాంగ్రెస్ నేతలు స్పందించారా? గోమాతలను వధిస్తుంటే ఎన్నడైనా మాట్లాడారా? బైంసా అల్లర్లు, పాతబస్తీ అల్లర్లుసహా తెలంగాణలో మైనారిటీ మూకలు హిందువులపై దాడులు చేసి ఇండ్లు తగలబెడితే ఎన్నడైనా నోరు మెదిపారా? 15 నిమిషాల టైమిస్తే హిందువులను ఖతం చేస్తామని అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడితే మాట్లాడారా?

42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టి బీసీల గొంతు కోస్తుంటే నోరెందుకు మెదపడం లేదు? ఢిల్లీలో రాహుల్, ఒవైసీ, రేవంత్ రెడ్డి, మీరు కలిసి బీసీల పేరుతో ముస్లింలకు లాభం చేకూర్చాలని కుట్ర చేసింది మీరు కాదా? అందుకే బీసీలకు 5 శాతం రిజర్వేషన్లు మాత్రమే కల్పించి 10 శాతం రిజర్వేషన్లు కట్టబెట్టాలని బిల్లు రడీ చేసింది మీరు కాదా? బీసీ నాయకుడివైన నువ్వెందుకు మాట్లాడలేదు? మైనారిటీ ఓట్ల కోసం హిందువులకు అడుగడుగునా అన్యాయం చేస్తుంటే ఎన్నడైనా మాట్లాడారా? హిందువులపై దాడులు చేస్తున్న ఎంఐఎంతో పొత్తేందని ఎన్నడైనా కాంగ్రెస్ ను నిలదీశారా? వీటన్నింటిపై మాట్లాడుతోంది బండి సంజయ్ గారు, బీజేపీ నాయకులే కదా? మైనారిటీ ఓట్ల కోసం హిందువులను, హిందూ దేవుళ్లను కించపర్చే సంస్కృతి కాంగ్రెస్దే. బరాబర్ హిందువుల గురించి, హిందూ దేవుళ్ల గురించి మాట్లాడతాం.

బండి సంజయ్ గారు ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి ఇప్పటి వరకు (గత ఆరేళ్లలో) కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం మొత్తం 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు తీసుకొచ్చిండు. 1.కరీంనగర్ నుండి వరంగల్ వరకు 4 లేన్ విస్తరణ కోసం ....రూ.2,146 కోట్ల 86 లక్షలు. 2.ఎల్కతుర్తి నుండి సిద్దిపేట వరకు విస్తరణ పనుల కోసం... రూ.578 కోట్ల 85 లక్షలు తెచ్చిండు 3. ఎంపీ లాడ్స్, నరేగ, సీఆర్ఐఎఫ్ స్కీం కింద బోర్లు, రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, స్మశానవాటిక కాంపౌండ్ వాల్స్ పేరుతో ప్రతి గ్రామ పంచాయతీకి సగటున రూ.10 లక్షల నుండి రూ.50 లక్షల దాకా నిధులిచ్చిండు. 4.కరీంనగర్ ప్రజల చిరకాల వాంఛ తీగలగుట్టపల్లి ఆర్వోబీ కోసం..రూ.154 కోట్ల 74 లక్షలు 5. %జ=×ఖీ% (కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి) ద్వారా దాదాపు రూ.300 కోట్లకుపైగా తెచ్చిండు. గ్రామీణ సడక్ యోజన కింద రూ.120 కోట్ల 90 లక్షలు తెచ్చిండు. 7.శాతవాహన యూనివర్శిటీకి 12 బీ హోదా తీసుకొచ్చిండు. 8.ఎస్సారార్ కళాశాలకు అటానమస్ హోదా తెచ్చిండు. 9.కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ కోసం రూ.51 కోట్ల 80 లక్షలు తీసుకొచ్చి ఎయిర్ పోర్టు లెక్క మార్చిండు 10. రుక్మాపూర్ లో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయించిండు. 11.దశాబ్దకాలంగా పెండింగ్ లో ఉన్న జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ పనులను పూర్తి చేయించి 1, 2 నెలల్లో ఆర్వోబీ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నడు. 12.కరీంనగర్ ప్రజల చిరకాల వాంఛ తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం కోసం రూ.156 కోట్లతో ప్రతిపాదనలు...నిధులివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో... కేంద్రమే పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేసింది. పనులు కొనసాగుతున్నాయి. 13. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని కుల సంఘాలకు భవన నిర్మాణంసహా వివిధ అభివృద్ధి పేరుతో సగటున రూ.5 లక్షల నుండి 10 లక్షల దాకా నిధులిచ్చినం. కరీంనగర్ నుండి జగిత్యాల వరకు 4 లేన్ విస్తరణ కోసం... రూ.2151 కోట్ల 35 లక్షల ప్రతిపాదనకు కేంద్రం ఆమోదించేలా చేసి అన్ని అడ్డకుంలను అధిగమిస్తూ త్వరలోనే పనులు ప్రారంభించేలా చేయబోతున్నడు... బండి సంజయ్ దొంగ ఓట్లతోనే గెలిచాడు. అవి లేకుంటే బండి సంజయ్ గెలిచే వారే కాదని మహేశ్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు దారుణం. దొంగ ఓట్లని చెప్పి కరీంనగర్ ప్రజల దొంగలని అంటరా? దొంగలని అవమానించడం సిగ్గు చేటు. మహేశ్ గౌడ్ కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. నిరంతరం కరీంనగర్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం గురించి ఆరాటపడుతూ పోరాడే బండి సంజయ్ ను ప్రజలు గుండెల్లో పెట్టుకుని గెలిపిస్తున్నరు. 2019 ఎంపీ ఎన్నికల్లో 89 వేల 500 ఓట్ల మెజారిటీతో గెలిపిస్తే....ఈసారి ఏకంగా 2 లక్షల 25 వేల ఓట్లకుపైగా బంపర్ మెజారిటీతో గెలిచింపి బండి సంజయ్ మా గుండె చప్పుడు అని చాటి చెప్పారు. అట్లాంటి నాయకుడిపై మీరా మాట్లాడేది? తెలంగాణలో దొంగ ఓట్లున్నయ్. ఆ దొంగ ఓట్లతోనే బీజేపీ ఎంపీలు గెలిచారని అడ్డగోలుగా వాగుతున్న మహేశ్ కుమార్ ను అడుగుతున్నా. దొంగ ఓట్లుంటే 8 మంది ఎంపీలే ఎందుకు గెలుస్తారు? మొత్తం 17 మంది బీజేపీ ఎంపీలే గెలిచే వాళ్లు కదా? తెలంగాణలో 8 ఎమ్మెల్యే సీట్లే ఎందుకు వస్తాయి? దొంగ ఓట్లనే వాడుకుంటే ఏకంగా అధికారంలోకి వచ్చే వాళ్లం కదా? నిజంగా ఉమ్మడి కరీంనగర్ లో దొంగ ఓట్లనే వాడుకుంటే... బండి సంజయ్ మాత్రమే ఎంపీగా బంపర్ మెజారిటీతో ఎందుకు గెలుస్తారు? తెలంగాణలో దొంగ ఓట్లు ఉండటంవల్లే కాంగ్రెస్ నుండి 63 మంది ఎమ్మెల్యేలు గెలిచి అధికారంలోకి వచ్చారా? దొంగ ఓట్లతోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందా? పోనీ అధికారంలోకి వచ్చి 20 నెలలైంది కదా? దొంగ ఓట్లను ఎందుకు తొలగించలేదు? ఎన్నికల అంశం ఎలక్షన్ కమిషన్ చూస్తున్నా... ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేసేది రాష్ట్ర ప్రభుత్వ అధికారులే కదా? మరి వాటిని ఎందుకు బయటపెట్టడం లేదు? వాటిని ఎందుకు తొలగించడం లేదు? ... సిగ్గుండాలే మాట్లాడటానికి? అందుకే నిజామాబాద్ ప్రజలు నిన్ను దగ్గరికి కూడా రానీయడం లేదు. కనీసం డిపాజిట్లు కూడా దక్కకుండా చిత్తుగా ఓడించిర్రు. జీవితంలో నువ్వు ఎప్పుడైనా గెలిచినవా? ఎమ్మెల్యేగా పోటీ చేసిన ప్రతిసారి చిత్తుగా ఓడిపోయినవ్. ఇప్పటి వరకు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి సర్పంచ్ గా కూడా గెలవలేకపోయినవ్. నిజామాబాద్ ప్రజల దెబ్బకు తట్టుకోలేక చేతులెత్తేసి పారిపోయిన పిరికి పందవు నువ్వు. కరీంనగర్ ప్రజలే ఆశ, శ్వాసగా బతుకుతూ వారి కోసం నిరంరతం పోరాడుతున్న బండి సంజయ్ గురించా మాట్లాడేది? కాంగ్రెస్ మెప్పుకోసమో, హీరో కావాలనో సంజయ్ గారిని విమర్శిస్తే జనం నమ్మడానికి సిద్దంగా లేరనే సంగతి గుర్తుంచుకోవాలి. ఇట్లనే మాట్లాడితే స్థానిక ఎన్నికల్లో కర్రుకాల్చి వాత పెడతారనే సంగతి గుర్తుంచుకోవాలని హెచ్చరిస్తున్నా. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సంఘని రవి. ఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి. కొక్కెర మల్లేశం యాదవ్. మారుతి. కందుల వినోద్. చందు. హరీష్. భరత్. కటకం హర్షవర్ధన్. బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:రాష్ట్రంలో విద్యారంగ సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్న ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండావిద్య రంగాన్ని భ్రష్టు పట్టిస్తోందని ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ గుంటుపల్లి కార్తీక్ అన్నారు.ఏబీవీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఎంతో వరంగా ఉండే ఫీజు రీయంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు.అలాగే ప్రైవేట్,ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు రావలసిన ఫీ రీయంబర్స్మెంట్ రాకపోవడంతో విద్యార్థుల నుంచి బకాయిలు వసూలు చేస్తూ కళాశాలలు వ్యాపార కేంద్రాలుగా మారిపోతున్నాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు.డిగ్రీ పూర్తయిన వారి సర్టిఫికెట్స్ కూడా ఫీ రీయంబర్స్మెంట్ పెండింగ్ వల్ల తీసుకోలేక పోవడంతో పై చదువులకు వెళ్ళే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎన్నికల సమయంలో విద్యార్థులు గుర్తుకొస్తారు.కానీ గద్దెనెక్కినంక విద్యార్థులకు ఎందుకు గుర్తురారని డిమాండ్ చేశారు.ప్రభుత్వము ఇకనైనా విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని మరియు రాష్ట్రంలో గురుకులాలలో ఫుడ్ పాయిజన్లు అవుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.ఇకనైనా రాష్ట్రంలో పాఠశాలల నుంచి కళాశాలల వరకు ఉన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు తోట హృతిక్ సాయి,ఏబీవీపీ నగర కార్యదర్శి సాయి,ఏబీవీపీ జిల్లా నాయకులు మహేందర్,కనక రాజు తదితరులు పాల్గొన్నారు.



## వెంకటరాజయ్య మృతి సాహిత్య సామాజిక రాజకీయ రంగాలకు తీరని లోటు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ జిల్లాకు చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ తాటికొండ వెంకటరాజయ్య అకస్మిక మరణం సాహిత్య, సామాజిక,రాజకీయరంగాలకు తీరని లోటని జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక పేర్కొంది.సోమవారం జనగామలో ప్రొఫెసర్ డాక్టర్ తాటికొండ వెంకటరాజయ్య భౌతిక దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.వెంకట రాజయ్య జనగామ నియోజకవర్గం తరిగొప్పుల మండలం అంకుషాపురం గ్రామానికి చెందిన వారు.వీరు ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ఇంగ్లీష్ ప్రొఫెసర్ పని చేశారు.అంతర్జాతీయ యోగా గురువు,సాధకులు, తెలంగాణ రాందేవ్ బాబాగా పిలుస్తారు.మంచి ఉపన్యాసకులు,సుమారు 50 పుస్తకాలు రాసిన గొప్ప రచయిత.తెలంగాణలో అనేక వేదికల పైన ప్రసంగాలు చేసి ఆకట్టుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి.వరంగల్,ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేశారు.మాతా అరవింద ప్రియ శిష్యులు,ఉద్యోగ విరమణ అనంతరం న్యాయవాద పట్టా పొంది హైకోర్టు న్యాయవాదిగా కొనసాగుతున్నారు.సాహిత్య, రాజకీయ,సామాజిక రంగాల్లో విశ్లేషకులుగా చక్కని వాగ్దాటి వెంకట రాజయ్య స్వంతం.బిసిలకు రాజ్యాధికారం సాధించాలనే బలమైన సంకల్పంతో కలిగిన ఉన్న వ్యక్తుల్లో ఒకరు.వీరి సంపాదకత్వంలో జిల్లా కవుల సాహిత్యంతో "జనగాం తపన" అనే కవితా సంకలనం ముద్రించారు.త్వరలో ఆవిష్కరణ చేయాల్సి ఉండగా ఇంతలోనే ఈ దారుణం చోటుచేసుకుంది.వీరి మృతికి సంతాపం ప్రకటించి నివాళులు అర్పించినవారిలో కవులు,కళాకారులు, కళా,సాహితి సంస్థల ప్రతినిధులు జి.కృష్ణ,అయిలా సోమనర్సింహచారి,పెట్లోజు సోమేశ్వరాచారి,లగిశెట్టి ప్రభాకర్,రెడ్డి రత్నాకర్ రెడ్డి, గంగరాజు శ్రీనివాస్ రావు,పొట్టబత్తిని భాస్కర్,చిలుమోజు సాయికిరణ్,గడ్డం మనోజ్ కుమార్ గౌడ్,డాక్టర్ వేముల సదానందం,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్,రంగరాజు ప్రసాద్,రాపోలు సత్యనారాయణ,మాన్యపు భుజేందర్,అంకాల సోమయ్య,మామిండ్ల రమేష్ రాజా,మసురం రాజేంద్ర ప్రసాద్,గుండె కనకయ్య, కె.జగదీశ్వరి,కొట్టె శ్రీలత, త్రిపురారి పద్మ,బుదారపు లావణ్య,దిగోజు శ్రీలక్ష్మీ తదితరులు ఉన్నారు.

## ఉచిత మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:బిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ప్రజలకు మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ప్రజలకు ఉచితంగా 1000 మట్టి విగ్రహాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి హాజరైయ్యారు. మట్టి విగ్రహలను చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏటా గణేష్ ఉత్సవాల్లో ఎక్కడ చూసిన వేలాది కృత్రిమ రసాయనాలతో తయారుచేసిన విగ్రహాలను వాడడం, చూపరులను ఆకర్షించే విధంగా రంగురంగుల విగ్రహాల్లో వాడే రసాయనాలు పూర్తిగా వాతావరణ కాలుష్యం, నీరు భూమి కాలుష్యం అవుతాయని దీంతో చెట్లకు వాతావరణంలో గాలిలో కాలుష్యం ఏర్పడి భవిష్యత్తులో పెను ప్రమాదాలు జరుగుతాయని వాటిని నివారించేందుకు తమ ఫౌండేషన్ ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు, సిఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ చందర్ సింగ్, బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు మాజీ ఉపసర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి, మడుపు గోపాల్, సురేందర్ రెడ్డి, సామ శ్రీనివాస్ రెడ్డి, గౌరిగే రమేష్, అచ్చన శ్రీశైలం, చిలుక యాదగిరి, మంగా ఐల్లేష్, బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 25:)మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని సరూర్నగర్ డివిజన్లో పంజాల అనిల్కుమార్ కాలనీ,గాయత్రీ నగర్,వెంకట సాయి నగర్ కాలనీలో శ్రీ అభయాంజనేయ విజయదుర్గ సమేత ఉమామహేశ్వర దేవాలయ ప్రవేశద్వార ప్రారంభోత్సవం మరియు వార్షికోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త తో కలిసి మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ కమిటీ వారు సబితా ఇంద్రారెడ్డి ని మెమెంటో, శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,సబితమ్మ అభిమానులు,కాలనీ ప్రజలు,భక్తులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే
# అమలు చేయాలి టీ యాదేష్

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో... భారతీయ జనతా పార్టీ మహేశ్వరం మండల అధ్యక్షులు టి.యాదీష్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్చి అబద్దపు మమీలతో ప్రజలను మోసం చేసినందుకు గాను మండల కేంద్రంతో నిరసన ర్యాలి చేపట్టి ' ఎంపీడీఓ ' కి మేవా రండమ్ ఇవ్వడం జరిగింది. పేదప్రజలకు ఇచ్చిన హారీలు తక్షణమే అమలు చేయాలని వారతీయ జనతా పార్టి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముక్య నాయకులుకార్యక్రమం ముక్య అదిరి విశేపి రాష్ట్ర నారుకులుబీ ప్రేమరాజీయాదవ్. బీజేపీ జాతీయ కారవర్గ సబ్యులు పాపయ్య గౌడ్ రాష్ట మహేశ్వరం నియోజక వర్గ ఇంచారు అందెల శ్రీరాములు యాదవ, రంగారెడ్డి జిల్లా-ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్, చేవెళ్ళ పార్ల మెంట్ కో కన్వీనర్ కే. అనంతయ్య, జిల్లా కార్యదర్శి ఆంజల్లా యాదయ్య, జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి 9. సుదర్శన్ యదవ్, రాష్ట్ర ఎస్టి మోర్చ అదికార ప్రతనక మోర్చ రాష్ట్ర నాయకులు పంతునాయక్ జిల్లా కేన్సిల్ మెంబర్ మాదవ చారీల్చి మహిళా వేరు అద్యక్షురాలు మహీశ్వరి, ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు మనోహర్ ఎస్టి రాష్ట్ర నాయకులు మోషననాయక్, బీజేవైఎం ముండల అద్యక్షులు శ్రావణ్, మాజి సర్పంచులు, బుగ్గన శంకర్, టీ. అనివాస్, మాణి ఎంపిటిసి కృష్ణనామక భారతీయ జభాతపార్టీ సీనియర నాయకులు భూత అద్యక్షలు, కార్యకర్తలు" పాల్గొనడం జరిగింది.




# చిరు ఉద్యోగులకు కిచ్చెన్న భరోసా

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 25:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్న లక్ష్మారెడ్డిని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ మహిళా ఉద్యోగులు కలిసి తమ సమస్యలు వివరించారు.గత ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకుండా,ఉద్యోగాల నుండి తొలగిస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారని వారు గోడు వెళ్లబోసుకున్నారు.వెంటనే స్పందించిన కిచ్చెన్న మున్సిపల్ కమిషనర్ నాగమణితో ఫోన్‌లో మాట్లాడి,మహిళా ఉద్యోగులకు జీతాలు చెల్లించడమే కాకుండా ఉద్యోగ భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై తక్షణం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.మున్సిపాలిటీల్లో కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ విధానంలో సంవత్సరాలుగా సేవలందిస్తున్న చిరు ఉద్యోగులను తొలగించకుండా ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తానని లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.

# మహిళలకు పూల చెట్లు పండ్లుచెట్లు పంపిణీ




మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని// గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా స్థానిక 45 కొత్త డివిజన్ లో తాజా మాజీ కార్పొరేటర్ కొమ్ము వేణు డివిజన్ అధ్యక్షుడు ఎండి గులాం ముస్తఫా డివిజన్ వార్డ్ ఆఫీసర్ అనుమ శ్రీకాంత్ ఆర్పీలు షాహిదా, రేణుక, సాధన, దాసరి శ్రీలత ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా డివిజన్లోని మహిళలకు పూల చెట్లు పండ్ల చెట్లను పంపిణీ చేయడం జరిగింది . కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు

# నానో యూరియా, సస్యరక్షణపై రైతులకు మార్గదర్శనం



మన సాక్షి గొంతుక/ మహమ్మదాబాద్/గండీడ్, ప్రతినిధి: మండలంలోని గండీడ్ గ్రామంలో రైతు రామయ్య వరి పొలంలో సోమవారం నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి నరేందర్ ఈ కార్యక్రమంలో నానో యూరియా ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారి సమత, రైతులు వెంకటయ్య, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.వ్యవసాయ అధికారి నరేందర్ మాట్లాడుతూ, నానో యూరియా అన్ని రకాల పంటలకు అనుకూలమని, ఇది సురక్షితమైన, పర్యావరణ అనుకూలమైన ఎరువుగా స్థిరమైన వ్యవసాయానికి తోడ్పడుతుందని తెలిపారు. ఇది సాంప్రదాయ యూరియా మరియు ఇతర నత్రజని ఎరువుల వినియోగాన్ని తగ్గించడమే కాకుండా, నేల, గాలి, నీటి నాణ్యతను మెరుగుపరుస్తుందని వివరించారు. నానో యూరియా వాడకం వల్ల పంట దిగుబడి మరియు నాణ్యత పెరుగుతాయని, అలాగే ఎరువుల రవాణా, నిల్వ ఖర్చులు తగ్గుతాయని పేర్కొన్నారు.అదే సమయంలో, రైతు కటికె మల్లోజీ వరి పొలాన్ని పరిశీలించిన నరేందర్, పంట ప్రస్తుతం పిలక దశలో ఉండటంతో కాండం తొలుచు పురుగు నష్టం కలిగించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ తెగులు నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక యూరియా వాడకం వల్ల తెగుళ్లు పెరిగే ప్రమాదం ఉందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.కాండం తొలుచు పురుగు నియంత్రణకు ఎకరానికి కార్బోఫూరాన్ 3జి గుళికలు, లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి (8 కిలోలు), లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.4జి (4 కిలోలు) వాడాలని నరేందర్ సిఫారసు చేశారు. అలాగే, ఎకరానికి 3 లింగాకర్షక బుట్టలు అమర్చి, వారానికి 25కి పైగా మగ పురుగులు చిక్కితే వెంటనే పిచికారీ చేయాలని సూచించారు. మాస్ ట్రాపింగ్ పద్ధతి ద్వారా ఎకరానికి 8 బుట్టలు అమర్చడం ద్వారా పురుగులను సమర్థవంతంగా నియంత్రించవచ్చని ఆయన తెలిపారు.





## ఉత్తర నక్షత్ర మాస పూజ సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయం అన్నప్రసాదం

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//కార్పొరేషన్ ఏరియా 14 డివిజన్ ఫెర్టిలైజర్ సిటీ అయ్యప్ప స్వామి దేవాలయం సోమవారం ఉత్తర నక్షత్ర మాస పూజ సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉదయం పంచామృతాలతో అయ్యప్ప స్వామికి అభిషేకము మధ్యాహ్నం ఒంటిగంటకు భక్తులకు అన్న ప్రసాదం మరియు బిక్ష ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదాత కమిటీ తరపున సన్మానం చేసినారు శ్రీ చరణ్ రెడ్డి భక్తులకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వామి ఆలయ పూజారి అశోక్ శర్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఆలయ కమిటీ అధ్యక్షులు బయ్యపు ప్రభంజన్ రెడ్డి సభ్యులు పల్లె శ్రీనివాస్ యాదవ్ ఉప్పరి రమణయ్య ఏ. రాజేశం పొన్నం రాజన్న గౌడ్ తాతినేని నర్సింగారావు జంపయ్య గోవర్ధన్ రెడ్డి సోమిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ ఆలయ కమిటీ తరపున ధన్యవాదాలు



# ప్రమాదవశాత్తు పొలంలో పడి మృతి

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు

ముస్తాబాద్ మండల్ పోతుగల్ గ్రామానికి చెందిన కొప్పు శివరాజ్ సన్నాఫ్ కృష్ణయ్య 50 సంవత్సరాలు అతడు ఉదయం 7:30 గంటలకు తన పొలం కు నీళ్లు పెట్టేందుకు పొలం వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారి ఒడ్డు మీద నుండి పొలం మడిలో బోర్లపడి అక్కడికక్కడే చనిపోయాడు మృతునికి ఒక కూతురు ఒక కుమారుడు సంతానం అని మృతుని తండ్రి కొప్పు కిష్టయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించామని ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు

# టీవీ ఆర్టిస్ట్ అయ్యప్ప రంజిత్ ప్రత్యేక పూజలు




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్‌గండేటి)శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలసిన 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో సోమవారం టీవీ ఆర్టిస్ట్ అయ్యప్పరంజిత్ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకరరాజు, చైర్మన్ గోపాల్ రెడ్డిలు ఆయనను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా టీవీ ఆర్టిస్ట్ మాట్లాడుతూ మరకత లింగాన్ని దర్శించుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలియజేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సదానందం గౌడ్, అన్నదాన కమిటీ చైర్మన్ దర్శన్ గౌడ్, కమిటీ సభ్యులు ఉన్నారు.

## రామగుండం నియోజకవర్గం కొత్త అలజడి
# బి ఆర్ ఎస్ వాళ్ల హరీష్ రెడ్డి



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని// కార్పొరేషన్ ఏరియా.కేటీఆర్ ఆశీస్సులతో కేటీఆర్ కు అత్యంత సన్నిహితుడుగా మెదులుతూ (ఎస్ఆర్ఎ ) తన ఉద్యోగాన్ని సైతం వదిలిపెట్టి రామగుండం గడ్డపై ఉన్న ప్రేమ మమకారాలతోటి ఈ ప్రాంతంలో ప్రజలకు సేవ చేయాలనే ఒక లక్ష్యంతో వ్యూహాత్మకంగా టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడం కొరకు రాబోవు రోజుల్లో పార్టీని 2028 లో రామగుండంలో గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా వ్యూహాలు కలుపుతూ టిఆర్ఎస్ సీనియర్ నాయకులను మరియు ఉద్యమకారులను తనే స్వయంగా తమ తమ నివాసాలకు వెళ్లి కలుస్తూ వారి మద్దతు కోరుతూ ముందుకు వెళుతూనా తను పేదల కొరకు బడుగు బలహీన వర్గాల కొరకు అనాధల కొరకు అభాగ్యుల కొరకు ఒక వి హెచ్ ఆర్ స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక సేవలు చేస్తూ ప్రజల కొరకు నిరంతరం ప్రజాక్షేత్రంలో పోరాటాలు చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ వ్యూహాత్మకంగా ముందుకు దూసుకుపోతూ ప్రతిపక్ష పాత్రను పోషిస్తూ ప్రతిపక్ష పార్టీలను ఎప్పటికప్పటికీ ఎండగాడుతూ ఎన్నో కేసులను సైతం లెక్క చేయకుండా ముందుకు దూసుకుపోతున్న వాళ్ల హరీష్ రెడ్డి కి రామగుండంలోని సీనియర్ బిఆర్ఎస్ నాయకులు సపోర్టుగా నిలుస్తూ రాబోయే రోజులలో రామగుండం గడ్డపై బిఆర్ఎస్ జెండా ప్రజల సంకల్పంతోటి ఎగరవేయాలని లక్ష్యంతో ఎమ్మెల్యేగా ఈ ప్రాంతం నుంచి అవకాశం కల్పించాలని కోరుకుంటూ బి ఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేస్తూ అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు దూసుకుపోతునారు

## పలు సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండల బిజెపి అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల తహాశీల్దార్ మరియు మండల అభివృద్ధి అధికారి కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగానల్గొండ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో పేదల ఇండ్ల నిర్మాణం కొరకు సామాగ్రి ధరల నియంత్రణ కు తహాశీల్దార్ పర్యవేక్షణ చేసి ధరలను నియంత్రించాలని,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యులను గ్రామాల్లో అందుబాటులో ఉంచాలని,రైతులకు సరిపడా యూరియాను ఎం.ఆర్.పి.266 రూపాయలకే విక్రయించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి గుర్రంపోడు మండల ప్రధాన కార్యదర్శి ముసుగు పృధ్వీ మాట్లాడుతూ అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేయైెమ్ మండల అధ్యక్షులు తూటుపల్లి రామకృష్ణ, బిజెయైెమ్ జిల్లా ఉపాధ్యక్షులు బొంగరాల ప్రశాంత్, ఓబీసీ మోర్చ జిల్లా సెక్రటరీ ఐతరాజు నాగరాజు,ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు వెంకటాపురం శ్రీను ,మండల ఉపాధ్యక్షులు గొగుల రవి,జలగం నరసింహ్మా రావు బూత్ అధ్యక్షులు బొడ్డుపల్లీ సత్యనారాయణ,ఏరుకొండ తిరుమలేష్ ,చందంపల్లీ యాదయ్య,మామిడి నాగరాజు,గుర్రం రవి, తవిటీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి “బడి” పిల్లలకు “బండి” సైకిళ్ల పంపిణీ









మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్ మల్యాల మండలంలో తక్కలపల్లి గ్రామంలో సోమవారం విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసిన మల్యాల మండల విద్యాధికారి జయసింహ. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు. మోదీ కానుకగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివే సరస్వతీ పుత్రులందరికి సైకిళ్లు అందిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే సరస్వతీ పుత్రులందరికీ , విద్యార్థినీ, విద్యార్థులకు మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ కార్యక్రమం లో భాగంగానే మల్యాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను సోమవారం రోజున అందించడం జరిగిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు తెలిపారు. మల్యాల మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సోమవారం రోజున సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి. ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి “నరేంద్రమోదీ కానుక” పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని , ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక,ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జయసింహ గారు. ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ కరీం గారు. మండల అధ్యక్షులు గాజుల మల్లేశం. సంఘని రవి. కందుల వినోద్. కొక్కెర మల్లేశం యాదవ్. లక్ష్మారెడ్డి. మారుతి. మల్లికార్జున్. చందు. కటకం హర్షవర్ధన్. హరీష్. భూసారపు మౌనిక్. కొక్కెర మహేష్. చిర్ర రాజశేఖర్. గడ్డం చిన్న మల్లేశం. రమణ. స్కూలు విద్యార్థులు తల్లిదండ్రులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రామన్న ఆశీర్వాదం తీసుకున్న మనోహర్

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు

తన పుట్టినరోజు సందర్భంగా ప్రియతమ నాయకులు రామన్న ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్న కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్

## పలు సమస్యలపై ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్/ మందమర్రి ఆగస్టు 25. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సప్పిడి నరేష్, రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు ఠాకూర్ ధన్ సింగ్ ఆధ్వర్యంలో మందమర్రి ఎమ్మార్వోకి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... 2009 వ సంవత్సరంలో శంకుస్థాపన చేసిన లెదర్ పార్క్ ఇప్పటివరకు కూడా పూర్తి చేయక ఎలాంటి అభివృద్ధి లేక 25 ఎకరాల స్థలంలో నిర్మాణం చేసి పదివేల మందికి జీవన ఉపాధిగా ఉండాల్సిన లెదర్ పార్కును అభివృద్ధి చేయక పోవడం వలన ఆ స్థలం కబ్జాకు గురి అయ్యే అవకాశం ఉన్నందున లెదర్ పార్క్ ని తొందరగా నిర్మాణం పూర్తి చేసి స్థానికంగా ఉన్న ప్రజలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో సింగరేణి రిటైర్డ్ కార్మికులు వాణిజ్య వ్యాపారం చేసుకునేవారు గత 40 సంవత్సరాల నుండి స్థానికంగా జీవనం సాగిస్తున్నా సింగరేణిలో గల అన్ని ఏరియాలకు పట్టాలు మంజూరు చేశారు. మందమరి మున్సిపాలిటీలో మాత్రం ఏ ఒక్కరికి పట్టాలు ఇవ్వలేదని, అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఉన్న నీటి సమస్య డ్రైనేజీ సమస్యలతో పాటు ఇండ్ల పట్టాల కోసం డి డి లు కట్టిన కార్మికులకు, ప్రజలకు, మిగిలిన ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులందరికీ 20,000 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించేలా చూడాలని ప్రభుత్వ దృష్టికి ఈ విషయాన్ని తీసుకొని వెళ్లాలని ఎమ్మార్వోని కోరారు. గతంలో మందమర్రి మండల పరిధిలోని పామాయిల్ ఫ్యాక్టరీని శంకుస్థాపన చేశారనీ అది ఇప్పటివరకు తెరుచుకోలేదని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి స్పందించి వెంటనే పామాయిల్ ఫ్యాక్టరీని తెరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి రూరల్ అధ్యక్షుడు జనార్దన్, సీనియర్ నాయకులు అరుముళ్ల పోశం,సంజీవ్ రావు, ది వి దీక్షితులు,మల్యాల రాజమల్లు, బంగారి వేణుగోపాల్, రొడ్డ మోహన్, ప్రధాన కార్యదర్శిలు కళాధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గడ్డం రాజేశ్వరరావు, గడ్డం సంపత్, వైద్య శ్రీనివాస్, కూస్నత్ సంతోష్ రామ్, రామ్ కిషోర్, పిట్టల రమేష్,మేకల మల్లేష్, బద్రి సతీష్,లక్ష్మణ్, లక్ష్మణ్ ఠాకూర్, సంతోష్ సింగ్, ఉర్సు నర్సయ్య, మహిళా నాయకురాళ్లు, ప్రియాంక, రజిత, సంధ్యారాణి, రజిత, రమ్య, సత్యం భాయి తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య కేంద్రాలలో ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం

### భువనగిరి పార్లమెంట్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి




మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం/ఇబ్రహీంపట్నం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పరిధిలోని దండు మైలారం, యాచారం మండలం కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సోమవారం ఆధునిక ఆర్వో వాటర్ ఫిల్టర్ లక్ష 50వేల ఖర్చులతో 5వేల లీటర్ల ప్లాంట్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై ప్లాంటును ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వ దవాఖానకు రోగులకు ఇబ్బంది కలగకుండా, ఆరోగ్యానికి మేలు చేసే విధంగా వాటర్ ప్లాంట్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి శిథిలావస్థను గమనించి,50 లక్షలు వెంటనే వెచ్చించి, మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఏ నవీన్ కుమార్, వైద్యులు డాక్టర్ ప్రియాంక, కే మృదుల, డాక్టర్ లలిత, నర్స్ భారతమ్మ, ఆంగోశ స్వామి, డి ఈ ఓ వెంకటేష్ , మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.ఎన్.రెడ్డి ట్రస్టు చైర్మన్ బిల్లకంటి శేఖర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి, రామావత్ శ్రీనివాస్ నాయక్, ఆంగోత్ వెంకటేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మస్కు నరసింహ, డైరెక్టర్ గులాం అక్బర్, డిసిసి అధికార ప్రతినిధి వరి కుప్పల సుధాకర్, ఉప్పల భాస్కర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు వరికుప్పల తిరుమలేష్, గౌరవరం వెంకటరెడ్డి, రెడ్డి వెంకట్ రెడ్డి బ్రదర్స్, పాశం జయప్రకాష్, లిక్కి సుధాకర్ రెడ్డి, పోలమోని రామకృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బొగ్గుగని కార్మికసంగం

### సెప్టెంబర్ 2న చలో కొత్తగూడెంను విజయవంతం చేయాలని




మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని//టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు గోదావరిఖనిలోని టీబీజీకెఎస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు హామీలను మరచి యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ కార్మిక సమస్యలను గాలికి వదిలేసుందన్నారు. కార్మికుల కనీస రోజు వారి సమస్యలు కూడా పరిష్కారం కావడం లేదని, కొత్త హక్కులను సాధించడం మరచి ఉన్న హక్కులను కూడా తాకట్టు పెట్టే పరిస్థితి దాపురించిందన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దశలవారి ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని, ఈ నెల 28న బొగ్గు గనులపై నల్ల బ్యాడ్జీలు ధరించి హెచ్వోడీలకు వినతి పత్రాలు, 29న అన్ని ఏరియాల జిఎంలకు వినతి పత్రాలు, సెప్టెంబర్ 2న సాయంత్రం 3.30 గంటలకు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ఆఫీస్ ముందు ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. వాస్తవ లాభాలపై 35 శాతం వాటాను ప్రకటించాలని, కార్మికులకు ఆదాయపుపన్నును రద్దు చేయాలని, అలవెన్స్ లపై ఆదాయపన్నును యాజమాన్యమే చెల్లించాలని, అనారోగ్య సమస్య లతో మెడికల్ బోర్డ్ కి వెళ్లే కార్మికులందరిని అన్ ఫిట్ చేయాలని, 24 నెలల సర్వీస్ కాల పరిమితిని 36 నెలలకు పెంచాలని, జూలై నెలలో ఫిట్ ఫర్ సేమ్ జాబ్ పంపిన 50 మంది ఉద్యోగులను తిరిగి మెడికల్ బోర్డుకు పిలిచి వారందరిని అన్ ఫిట్ (ఇన్వాలిడేషన్) చేయాలని, వేలం పాటతో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గుగనులు కేటాయించాలని, సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన 43 వేల కోట్ల రూపాయల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. కొత్త ట్రాన్స్ఫర్ పాలసీ ని రద్దు చేయాలని, ట్రాన్స్ఫర్ పాలసీ పారదర్శకంగా ఉండేలా చూడాలని, మెడికల్,ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డిపెండెంట్ లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని, 35 సంవత్సరాల నుండి 40 ఏళ్లకు వయసు పరిమితిని పెంచిన యాజమాన్యం వారిలో 10వ తరగతి సర్టిఫికేట్ లేని వారిని విజిలెన్స్ కు పంపడాన్ని నిలిపివేసి వారికి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో టీబిజికెస్ అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్, కేంద్ర నాయకులు జావిద్ పాష, చెల్పూరి సతీష్, పొలాడి శ్రీనివాసరావు, దూట శేషగిరి, బ్రాంచ్ నాయకులు కోంద్ర అంజయ్య, కలదర్ రెడ్డి, మాసాడి సాయి చరణ్, పిట్ సెక్రటరీలు జనగామ మల్లేష్, అడ్డగట్ల గోపి, పులిపాక శంకర్, అప్సర్ పాషా, మురళి, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# బిఆర్ఎస్ పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉండే....

మన సాక్షి గొంతుక ప్రతినిధి: క్యాతన్ పల్లి, ఆగస్టు 25.బిఆర్ఎస్ పరిపాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ సోమవారం అన్నారు. క్యాతన్ పల్లి మునిసిపాలిటీ కురుమ పల్లె లోని బాల్క సుమన్ నివాసంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అనంతరం ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని, 20 నెలల కాలంలో ప్రభుత్వం చేసింది ఏమీ లేదని తీవ్రంగా ఆరోపించారు. అప్పుడే మంచిగుండే మా పోరాటం మా గ్రామం నుండే అనే నినాదంతో ప్రజల్లోకి వెళుతున్నామని అన్నారు. మందమర్రి ,రామకృష్ణాపూర్, జైపూర్, భీమారం, చెన్నూర్ లల్లో ఈనెల 28 నుంచి ప్రజల వద్దకు వెళ్లి ప్రజల అభిప్రాయాలు తీసుకుని ప్రభుత్వంపై పోరాడేందుకు సిద్ధమవుతున్నామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ గత ప్రభుత్వ అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళుతూ ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ రాజా రమేష్, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు పట్టణ నాయకులు, యూత్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

షాద్‌నగర్, ఆగస్టు 25 (మన సాక్షి గొంతుక):కేశంపేట మండల పరిధిలోని లింగంధన గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన నాగిళ్ల మైసయ్య సతీమణి నాగిళ్ల కిష్టమ్మ (60) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం (24-08-2025) సాయంత్రం 4 గంటల సమయంలో కన్నుమూశారు.మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్ రూ.5,000, లింగంధన మాజీ ఉపసర్పంచ్ గుబ్బ సుదర్శన్ గుప్తా రూ.2,000 ఆర్థిక సహాయం అందించారు.గ్రామస్థులు కుటుంబానికి అండగా నిలిచి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగిళ్ల చిన్న రామస్వామి, లక్ష్మీనరసింహారెడ్డి, కానుగుల భాస్కర్, నాగిళ్ల కృష్ణయ్య, నాగిళ్ల జంగయ్య, నెల్లికంటి ఇస్తారి, కానుగుల శ్రీనివాస్, నాగిళ్ల బాలస్వామి, నాగిళ్ల ప్రభాకర్, నాగిళ్ల మణికంఠ, నాగిళ్ల అజయ్, నాగిళ్ల రామకృష్ణ, నాగిళ్ల భరత్ తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)
అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని చేవెళ్ల స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎన్ రవీందర్ రెడ్డి ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో, నివాసగృహాలు, గిడ్డంగులు, గ్యాస్ లీకేజీ తదితర ప్రదేశాల్లో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. అగ్నిప్రమాదాలను ఏవిధంగా అదుపు చేయవచ్చో ప్రాక్టికల్ గా డెమో ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ విజయ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ పావని, ఇన్చార్జి అర్చన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రేషన్ డీలర్ల కమిషన్ విడుదల చేయాలి......

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 25మెదక్ జిల్లా, చేగుంట మండలం, మండలం లోని రేషన్ డీలర్ల సమస్యలపై తహసిల్దార్ శ్రీకాంత్ కు రేషన్ డీలర్ల సంఘం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలల బియ్యం ఒకేసారి పారదర్శకంగా ఉదయం 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పంపిణీ చేయడం జరిగింది అని ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు ఐదు నెలల రేషన్ డీలర్ల కమిషన్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం సమర్పించారు. అలాగే ఐదు నెలలుగా కమిషన్ రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని ప్రభుత్వం వెంటనే కమిషన్ విడుదల చేయాలని మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు చిట్టబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దివాకర్, కోయల్ కార్ హరి శంకర్, నగేష్, బాలయ్య శ్రీనివాస్ ,సంతోష్ ,యాదవ రెడ్డి ,రాము తదితరులు పాల్గొన్నారు.



# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో దరఖాస్తుల కు ఆహ్వానం

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు ఆగస్టు 25 మెదక్ జిల్లా చేగుంట మండలం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంగ్లీష్, నర్సింగ్ పోస్టులకు అర్హత గలవారు దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. స్కూల్ యజమాన్యం స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి మాట్లాడుతూ పీజీ సి ఆర్ టి ఇంగ్లీష్, పి జి సి ఆర్ టి నర్సింగ్ పోస్టులకి అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపినారు. పి జి సి ఆర్ టి ఇంగ్లీష్ కు అర్హతలు సంబంధిత సబ్జెక్టులో పీజీ, బిఎడ్, టెట్ క్వాలిఫై అయినా అభ్యర్థులు అర్హులు అని, అలాగే పి జి సి ఆర్ టి నర్సింగ్ పోస్ట్ కి బీఎస్సీ నర్సింగ్ అర్హత గల వారు అని. ఈ పోస్ట్ లకు ఆసక్తి ఉన్న మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు సెల్ నెంబర్ 7660981739 కు సంప్రదించగలరు.

# గణపతి నవరాత్రులను సామరస్యంతో జరుపుకోవాలి





మన సాక్షి గొంతుగా ప్రతినిధి: మంచిర్యాల్,ఆగస్టు 25ఈ నెల 27న వినాయక చవితి పురస్కరించుకొని గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ప్రజలంతా సామరస్యంతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ. భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్, పంచాయితీ, పోలీస్, విద్యుత్ ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. వినాయక మండపాల ఏర్పాటు కొరకు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా పొందాలని, అనుమతి పొందిన గణపతి మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్ల సమీపంలో మండపాలను నిర్మించవద్దని, రక్షణతో కూడిన వైరింగ్ వ్యవస్థను వినియోగించాలని, షార్ట్ సర్క్యూట్ లను నివారించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇన్వర్టర్లు, జనరేటర్లను ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్త వహించాలని, విద్యుత్ సిబ్బందితో వైరింగ్ తనిఖీ చేయించుకోవాలని, ఇందు కొరకు టోల్ ఫ్రీ నం.1912లో సంప్రదించాలని తెలిపారు. గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి మండపం ఎత్తు, వెడల్పు, ఏర్పాటు చేసిన ప్రదేశం వివరాలను సమర్పించినట్లయితే నిమజ్జనం రోజున రూట్ మ్యాప్ రూపొందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. అగ్ని ప్రమాదాలతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిమజ్జనం రోజున ఆబ్కారీ మధ్య నిషేధ శాఖ ఆధ్వర్యంలో డ్రై డే నిర్వహించాలని, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది, అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు గాను చెరువులు, గోదావరి నది, ఇతర నిమజ్జన ప్రాంతాలను సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని, మున్సిపల్, పంచాయితీ శాఖల ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఇందారం సమీపంలోని గోదావరి వంతెన వద్ద సింగరేణి ఆధ్వర్యంలో నిమజ్జనానికి అవసరమైన లైట్లు, క్రేన్లు ఇతర ఏర్పాట చేయాలని తెలిపారు.



# ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కమిషనర్ సుధీర్ బాబు

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఆదిభట్ల: ఆదిభట్ల పోలీసు స్టేషన్ ను, జి సుధీర్ బాబు, ఐపీఎస్ కమీషనర్ ఆఫ్ పోలీసు, రాచకొండ సోమవారం ఆకస్మిక తనిఖీ చేసి సీఐ రవికుమార్ ను వివరాలడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు స్టేషన్ వర్టికల్ ఫంక్షనింగ్, ఫిర్యాదు దారుల పట్ల గౌరవ మర్యాదలతో మసలుకోవాలని, వారి ఫిర్యాదు లకు తక్షణ న్యాయం చేయాలని, పోలీసు స్టాఫ్ విధుల పట్ల నిర్లక్షం చేయరాదని,పోలీసు ఇమేజ్ ని సమాజంలో పెంచే విధంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలి అన్నారు. రాబోవు గణేశ్ నవరాత్రుల సంధర్భంగా పటిష్ట మైన బందో బస్త ఏర్పాటు చేసి,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విధులు నిర్వర్తించి నిమజ్జన%శీ% ప్రశాంత వాతావరణం లో జరిగే విధంగా అన్నీ చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు స్టేషన్ లో నమోదైన కేసుల పురోగతి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారితోపాటు మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు, ఉన్నారు.



# కొప్పుల రమణమ్మకు నివాళి అర్పించిన బిక్షమయ్య గౌడ్

ఆగస్టు 25 మన సాక్షి గొంతుకఆత్మకూర్ (ఎం)మండలం సింగారం గ్రామంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి నానమ్మ రమణమ్మ,దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులర్పించిన, ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్, అలాగే కొరటికల్ గ్రామ ఇటీవల మరణించిన లక్ష్మి నారాయణ కుటుంబాన్ని, మరియు ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,రామకృష్ణ రెడ్డి,ఇంద్ర రెడ్డి,కోరే బిక్షపతి, దశరథ తదితరులు పాల్గొన్నారు,



# మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

ఆగస్టు 25 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)మండల కేంద్ర నివాసి అయిన యువజన కాంగ్రెస్ మండల నాయకులు ఎలిమినేటి నరసింహ తల్లి, లక్ష్మీ అనారోగ్యం తో మృతి చెందారు,ఆమె మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు,అనంతరం శాసన సభ్యులు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రేరణతో,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5,000/- అందజేశారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,జిల్లాల శేఖర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి మురళి,నాయకులు ఎద్దు వెంకన్న, పైల్ల దామోదర్ రెడ్డి, దొంతరబోయిన భాస్కర్, పాశం అనంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు,



## కే హెచ్ ఆర్ ఫౌండేషన్ తరపున మృతురాలి

# కుటుంబానికి ఆర్థిక సాయం

ఆగస్టు 20 మన సాక్షి గొంతుక ఆత్మకూర్ (ఎం)పట్టణ కేంద్రంలో అనారోగ్యం కారణంగా ఎలిమినేటి లక్ష్మీ మృతి చెందారు,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు,కె హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5000/- రూపాయలు ఆర్థిక సాయం వారి కుమారునికి ఎలిమినేటి నరసింహ కు అందించడం జరిగింది, కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్,తాజా మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,కోరే వెంకన్న,గడ్డం దశరథ గౌడ్,సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, నాయకులు నాతి రాజు, కొండపల్లి అబ్బ సాయిలు, మజ్జిగ రాంబాబు,ఎలిమినేటి నాగేష్,తదితరులు పాల్గొన్నారు,



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

# అందజేసిన మాజీ గుడి చైర్మన్

ఆగస్టు 25 మన సాక్షి గొంతుకఆత్మకూర్ (ఎం)మండల కేంద్ర నివాసి అయిన ఎలిమినేటి లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు,కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,ఎలిమినే యాదయ్య కుమారుడైన నరసింహకు మాజీ దేవాలయ చైర్మన్ పొన్న గాని జహంగీర్ గౌడ్ మాజీ మార్కెట్ డైరెక్టర్ పొన్నగని జయశ్రీ 5000/- రూపాయలు వారికి అందజేశారు,ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు ఎలిమినేట్ మురళి, శ్రీను,నరసింహ,కిరణ్,బాసాని శంకరు,ఎలిమినేటి స్వామి,మహేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు,

## ప్రైమరీ హెల్త్ సెంటర్


# పనులు త్వరగా పూర్తి చేయాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ శిథిలావస్థలో ఉన్నందున, యాచారం వైద్యాధికారి తో బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి మాట్లాడి, త్వరగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పూర్తిచేయాలని కోరారు. వైద్యాధికారి వెంటనే స్పందించి పనులు త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నెర్రె శ్రీశైలం, ముచ్చర్ల యాదగిరి, ముచ్చర్ల వెంకటరమణ పంది సుధాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతేటి వీరభద్రం ని ఘనంగా సన్మానించిన

# తల్లమల్ల హసేన్



తిరుమలాయపాలెం ఆగస్టు 25 (మన సాక్షి గొంతుక)సీనియర్ మాల మహానాడు దళిత బహుజన నాయకులు శ్రీ గుంతేటి వీరభద్రం వారి సహచర మిత్రులు మాల మహానాడు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టు వెంకటేశ్వర్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొరివి దయానంద్ విద్యార్థి నాయకులు సతీష్ కుమార్ శ్రీనివాస్ తో కలిసి నిన్న హైదరాబాద్ వెళుతూ మార్గమధ్యంలో సూర్యాపేట లో పూర్వ సహాయ ప్రభుత్వ న్యాయవాది మాలమనాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు తల్లమల్ల హసేన్ ని మర్యాదపూర్వకంగా కలిసినారు వీరభద్రం మొదటిసారి తన గృహానికి వచ్చిన శుభ సందర్భంగా హసేన్ వారికి ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు

# భక్తి భావంతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి...



మన సాక్షి గొంతుక /తొర్రూరు ఆగస్టు 25.గణేష్ ఉత్సవాల నిర్వహణ పకడ్బందీగా ప్రశాంత వాతావరణంలో భక్తులు చేపట్టేందుకు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో తొర్రూర్ సర్కిల్ పరిధిలోని అన్ని విభాగాల అధికారులతో పోలీస్, రెవిన్యూ, ఇరిగేషన్, విద్యుత్ శాఖల సమన్వయ సమావేశం తొర్రూర్ పట్టణ మరియు మండల పరిధిలోని వినాయక ఉత్సవాలు నిర్వహించే బాధ్యులచే మరియు అన్ని మతాలకు సంబంధించిన పెద్దలతో అవగాహన సమావేశం నిర్వహించారు, గణేష్ ఉత్సవాలను ఇతర మతస్తులకు ఇబ్బంది లేకుండా యువతీ యువకులు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని తొర్రూర్ డిఎస్పి క్రిష్ణ కిషోర్ తెలిపినారు, విద్యుత్ అధికారి మాట్లాడుతూ.. మండప నిర్వహకులు విద్యుత్ అధికారులకు తెలియజేస్తే నాణ్యమైన తీగలతో కరెంటు సరఫరా చేస్తామని నిర్వాహకులను కోరినారు, విద్యుత్ సమస్యలను అధికారులకు తెలిపి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కమిటీ వారు జాగ్రత్త వహించాలని కోరినారు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు మాట్లాడుతూ.. మండలంలో 58 చెరువులు ఉన్నాయని ఆరు పెద్ద చెరువులు ఉన్నాయని మత్తడి వద్ద జారుడుగా ఉంటుందని చిన్నపిల్లల ను చెరువుల దగ్గరికి తీసుకపోవద్దని నిర్వాహకులను కోరినారు. ఈ యొక్క కార్యక్రమంలో తొర్రూర్ సిఐ గణేష్, ఎస్సై జి ఉపేందర్, పెదవంగర ఎస్ఐ క్రాంతి కిరణ్, దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు, పోలీస్ సిబ్బంది ఇతర శాఖల అధికారులు తొర్రూర్ మండల పట్టణ పరిధిలోని గణేష్ ఉత్సవ నిర్వాకులు, అన్ని మతాలవారు తదితరులు పాల్గొన్నారు.



## గుంతల మయమైన రోడ్డు కు మరమ్మతులు చేపట్టాలి

# సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి.




మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం సంవత్సరాల తరబడి గుంతల మయమై ప్రమాదాలు జరుగుతున్న రోడ్డును మరమ్మతులు చేయాలని సిపిఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున సిద్దిపేట రోడ్డు గల కొడువటూర్ కమాన్ నుండి జనగామ రోడ్డు పోలీస్ స్టేషన్ వరకు వందలాది మందితో పాదయాత్ర చేయడం జరిగింది. ఈ పాదయాత్రను సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కనకా రెడ్డి మాట్లాడుతూ బచ్చన్నపేట మండల కేంద్రంలోని రోడ్డు యాదాద్రి భువనగిరి జిల్లా సిద్దిపేట జిల్లా జనగామ జిల్లాలను కలుపుతూ ఉన్న రోడ్డు పట్ల అధికారులు నిర్లక్ష్యం చేయడం సరైనది కాదన్నారు. ఈ రోడ్డు పై నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటూ పెద్ద పెద్ద భారీ వాహనాలు ఈ రోడ్డుపై నడుస్తాయని అట్టి వాహనాలు అనేక సందర్భాలలో బోల్తాపడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. రోడ్ల విస్తరణ కోసం నిర్మాణం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని కాగితాలకే పరిమితమై చెపుతున్నారు తప్ప ఆచరణలో అమలు కావడం లేదన్నారు అధ్వానమైన బచ్చన్నపేట నేషనల్ హైవే బీటి రోడ్డు అన్నారు. ఈ రోడ్డుపై ద్విచక్ర వాహనదారులు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతులు పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. బచ్చన్నపేట మీదుగా అనేకమంది ప్రజాప్రతినిధులు ఎంపీలు ఎమ్మెల్యేలు జిల్లా అధికారులు కూడా గుంతలమాయమైన రోడ్డు నుండి ప్రయాణిస్తున్నారని వర్షాకాలం ప్రారంభమైనందున వర్షం ద్వారా ఏర్పడిన గుంతలలో వర్షపు నీరు చేరి గుంతల లోతు తెలియక అనేకమంది ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే ధ్వంసమైన నేషనల్ హైవే రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని వారం రోజులలో గుంతల మయమైన రోడ్డును మరమ్మతులు చేసి ఇట్టి సమస్యను పరిష్కారం చేయకుంటే కలెక్టర్ ఆఫీస్ ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో రోడ్లను దిగ్బంధిస్తామని వారు హెచ్చరించారు. ఈ పాదయాత్ర కోడువటూర్ కమాన్ నుండి తాసిల్దార్ కార్యక్రమం వరకు పాదయాత్ర నిర్వహించి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం వినతిపత్రాన్ని తాసిల్దార్ రామానుజ చారికి అందించారు. ఈ పాదయాత్రలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి బైరగోని మిన్నలాపురం ఎల్లయ్య బలరాం అన్న బోయిన రాజు పర్వతం నర్సింలు తాడెం రాములు గోలకొండ ఈదమ్మ మన్నె లక్ష్మీ కల్పన ఇంజ ఎల్లయ్య సీనియర్ నాయకులు ఎడబోయిన రవీందర్ రెడ్డి అన్న బోయిన శ్రీనివాస్ రామగళ్ళ అశోక్ బోదాస్ సుధాకర్ కంత్రి ఐలయ్య శాఖ కార్యదర్శిలు బుర్రి సుధాకర్ బడంగల బలరాములు బాలరాజు సమ్మయ్య ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బోదాస్ మురళి తదితరులు పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





మన సాక్షి గొంతుక కోరుట్ల ఆగస్టు 25: జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో జిజిఆర్ ఫంక్షన్ హాల్ లో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఐఎంఏ, రెనె హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ%శీ%లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంను జువ్వాడి నర్సింగ రావు,మున్సిపల్ కమిషనర్ రవీందర్ గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చిరంజీవి,సీనియర్ డాక్టర్ అనూప్ రావు, ఐఎంఏ అధ్యక్షులు రేగొండ రాజేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సుమారు మూడు వందల మందికి ఉచితంగా బిపి,షుగర్,ఈసీజీ,టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. అలాగే ఈ వర్షాకాలంలో ఎక్కువ శాతం దోమ కాటుకు గురై డెంగ్యూ జ్వరాలతో పాటు టైఫాయిడ్, మలేరియా, ఇతర సమస్యలతో ఎక్కువమంది బాధపడుతున్న సమయంలో ఇలాంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు మేలు చేస్తున్న ప్రెస్ క్లబ్, ఐఎంఏ, రెనె హాస్పిటల్ వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కోరుట్ల ప్రెస్ క్లబ్-ఐఎంఏ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా ఎన్ఆర్ఐ, సామాజిక సేవకులు, బిజెపి నాయకులు అయిలాపూర్ గ్రామానికి చెందిన నిమిషకవి నవీన్ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్, తిరుమల గంగాధర్,సంగ లింగం, ఆడెపు మధు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, సీనియర్ పాత్రికేయులు గంగుల రాంగోపాల్, షికారి రామకృష్ణ, సలీం ఫారూఖి, ఇలియాస్ ఖాన్, చౌలా నవీన్, సమల్ల శ్రీనివాస్ , మోబిన్, సాజిద్ అలీ, రాజేందర్, మిట్టపల్లి రమణ, వంగ ప్రభాకర్ , వెంకటేశ్వర్లు, రాజు,ముసవీర్, చిరంజీవి, మహమ్మద్ అలీ,గజం శంకర్, అల్లె సతీష్,జవ్వాజి గంగాధర్, నామాల రాకేష్, సాయి , అశోక్,తొగిటి లక్ష్మణ్, సామల్ల శ్రీనివాస్, రాజా రమేష్, పరంధాం ,సంతోష్, బలిజా సంతోష్,విజయ్,జిల్లా శ్రీనివాస్,ప్రెస్ క్లబ్ పాత్రికేయ మిత్రులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రైతులకు యూరియా అందించాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం సకాలంలో రైతులకు యూరియా అందించి పంట పొలాలను ఆదుకోవాలని లిసిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు ప్రభుత్వాన్ని కోరారు. నిడమానూరు మండల కేంద్రంలో పార్టీ జిల్లా కమిటీ పిలుపుమేరకు మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి సరిపడా యూరియా అందించడంలో వివక్ష చూపిస్తుందని అన్నారు. నాట్లు వేసి నెలరోజులు గడుస్తున్న యూరియా దొరకక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. యూరియా కొరకు రైతులు రోజు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని, అరకోరగా వచ్చే యూరియా కొరకు రోజంతా లైన్లో నిలబడి ఒకటి, రెండు బస్తాలు దొరకడమే గగనం అయిపోయిందని, సొసైటీల ద్వారా వచ్చిన యూరియాను అధికార పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు కాజేస్తున్నారని సామాన్య రైతులకు కష్టతరంగా మారిందని అన్నారు. యూరియా బ్లాక్ మార్కెట్ దందా నడుస్తుందని ఫర్టిలైజర్ షాపులలో ఇష్ట రాజ్యాంగ అధిక ధరలకు విక్రయిస్తూ, పైగా ఇతర పురుగు మందులు కూడా కొనుగోలు చేయాలని నిబంధనలు పెట్టి రైతులను దోచుకుంటున్నారని వారు అన్నారు. రాష్ట్రానికి కావాల్సినంత యూరియా అందించడంలో బిజెపి ప్రభుత్వం, బిజెపి యెతారా ప్రభుత్వాల రాష్ట్రాల పైన వివక్ష చూపిస్తుందని, కేంద్రం నుంచి కావాల్సినంత యూరియా రాబట్టడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోరాడాలని అన్నారు. ఖరీఫ్ కు ముందు ప్రభుత్వం,అధికారులు కావలసినంత యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని పేర్కొన్నారని, ఇప్పుడు ఆ స్టాక్ అంతా ఏమైపోయినట్లని వారు ప్రశ్నించారు. దళారులు, వ్యాపారస్తులు అక్రమ నిలువలు చేసి, అధిక ధరలకు విక్రయిస్తున్నారని, అటువంటి వారిపైన తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మలికంటి చంద్రశేఖర్, నల్లబోతు సోమయ్య, కుంచెం శేఖర్, వింజమూరు శివ, వెంపటి మహేష్, ముత్యాల కేశవులు, పాలోజు సుదర్శన్, తోటపల్లి బాల నారాయణ, కోదండ చరణ్ రాజు, నడ్డి నాగరాజు, బొడ్డు లింగయ్య, కోమండ్ల ఆంజనేయులు, విష్ణ, గణపతి సైదయ్య, కొమ్ము వేణు, కిషన్, నాగిళ్ల రాజయ్య,అన్నేబోయిన లక్ష్మయ్య, కంచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు,



## కలెక్టరేట్ ప్రజావాణి లో రేషన్ డీలర్ల సమస్యల పైన కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

మన //సాక్షి// గొంతుక//గోదావరిఖని//రాష్ట్ర రేషన్ డీలర్లకు ఎప్రిల్ నుండి ఆగస్ట్ వరకు 5 నెలల కమీషన్ డబ్బులు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా కమీషన్ డబ్బులు వెంటనే ఇప్పించవలసిందిగా కోరుతూ, ఏ నెల కమీషన్ ఆ నెలలోనే చెల్లించగలరని,కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ డీలర్ల కొరకు మానిఫెస్టో లో పెట్టిన రూ. 5000 రూ.ల గౌరవ వేతనం, మరియు కమీషన్ పెంపు ను వెంటనే ప్రకటించాలని కోరుతూ మా ఆవేదనను ప్రభుత్వానికి తెలుపుట కొరకై సెప్టెంబర్ 5 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క రోజు రేషన్ షాప్ లను బంద్ చేయాలని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు గౌరవ రాష్ట్ర సివిల్ సప్లయ్ కమీషనర్ గారికి జ్ఞిపణ పత్రం సమర్పించి ఇచ్చిన పిలుపు మేరకు బంద్ పాటిస్తున్న విషయం గురించి పెద్దపెల్లి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. సంబందిత కాపీలను మీడియా కు ఇవ్వడం జరిగింది.కార్యక్రమం లో అన్ని మండలాల అధ్యక్షులు ప్రదాన కార్యదర్శులు,జిల్లా మండలాల ప్రతినిధులు మరియు డీలర్లు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. మద్దెల నరసయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు పెద్ద పెల్లి అధ్యక్షులు శంకర్ ఎలిగేడు రాజన్న ధర్మారం తిరుపతి గౌడ్ పాలకుర్తి బయ్యపు ప్రభంజన్ రెడ్డి సుల్తానాబాద్ కొమురయ్య అంతర్గామ రమేష్ గోదావరిఖని మండలాల అధ్యక్షులు మరియు డీలర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలను విన్నవించుకున్నారు




# గుండె పోటుతో వృద్దుడు మృతి

మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్ మల్యాల మండలం నూక పెల్లి గ్రామానికీ చెందిన ఎనుగందుల గంగారాం (75 ) గుండె పోటు తో మృతి చెందాడు.ఎస్సైనరేష్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం గ్రామ శివారులోని తన పొలం కు నీరు పెట్టేందుకు వెళ్లి కరెంట్ మోటార్ స్విచ్ వేసే సమయం గుండె పోటు రావడం తో పొలంలో బోర్ల పడిపోవడంతో ఊపిరాడక చనిపోయినట్లు ఎస్సై తెలిపారు.మృతుడి భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# నూకం జంగయ్య మరణం చాలా బాధాకరం



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకం జంగయ్య సోమవారం రోజు ఉదయం గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జంగయ్య భౌతికకాయానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే గుండెపోటు కారణంగా మరణించిన జంగయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని, పార్టీ తరపున కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, మాజీ ఎంపిటిసి కావలి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రావుల భాషయ్య, నాయకులు కావలి బుగ్గరాములు, గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజు గౌడ్ ,మాధగోని జంగయ్య గౌడ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల రాఘవ ,చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ ,మార లక్ష్మణ్, కంబాలపల్లి బుగ్గరాములు ఎన్నిదుల సురేష్ ఆర్ల బీరుమల్లేష్ యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాసరమోని అశోక్ నూకం బాలరాజు భాస్కర్ రైనా రాయుడు చీమర్ల గణేష్ ఎండి అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎంపి ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలు

మన సాక్షి గొంతుక కోరుట్ల ఆగస్టు 25 :నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, శ్రీ సరస్వతి శిశు మందిరంలో పండ్లు, మిఠాయి,రాత పుస్తకాలను ఎన్ఆర్ఐ, సామాజిక సేవకులు, బిజెపి నాయకులు అయిలాపూర్ గ్రామానికి చెందిన నిమిషకవి నవీన్ పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో నిమిషకవి నవీన్, బిజెపి నాయకులు అంబల్ల సుదర్శన్,బండి మురళి గౌడ్,ఏలేటి లింగారెడ్డి, అన్నెల సురేష్, రాహుల్,తేజ తదితరులు పాల్గొన్నారు.



## లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలోహారిణి సత్యనారాయణ కి ఘన సన్మానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి: మందమర్రి,ఆగస్టు25.డైరెక్టర్ (ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ) డి. సత్యనారాయణ రావు ఆగస్టు 31న పదవి విరమణ పొందుతున్న సందర్భంగా మందమర్రి ఏరియా లోని లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ జి.స్వరూప రాణి దేవేందర్, లేడీస్ క్లబ్ కమిటీ సభ్యులు మందమర్రి ఇల్లందు క్లబ్ లో డి.హరిణి సత్యనారాయణని సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జి.స్వరూప రాణి దేవేందర్ మాట్లాడుతూ... డైరెక్టర్ ( ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావుసింగరేణి సంస్థలో 39 సంవత్సరాల 5 నెలలు సుదీర్ఘ సర్వీసు చేసి, సింగరేణి అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, వారు ఆగస్టు నెల 31న పదవీ విరమణ పొందడం జరుగుతుందని అందులో భాగంగా మందమర్రి ఏరియా లేడీస్ క్లబ్ వారిచే ఘనంగా డి.హరిణి సత్యనారాయణ కి ఆత్మీయ వీడుకోలును చేయడం అభినందించదగిన విషయమని అన్నారు. పదవి విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో తులతూగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అని అన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ సత్యనారాయణ డి. హరిణి సత్యనారాయణ మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో వివిధ హెూదాలలో పనిచేసే అత్యున్నత హెూదా అయిన డైరెక్టర్ గా అవకాశం రావడం చాలా సంతోషకరమైన విషయమని, దీనికి సహకరించిన సంస్థ చైర్మన్ కి సింగరేణి యాజమాన్యానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలను తెలియజేశారు. మందమర్రి లేడీస్ క్లబ్ వారిచే ఈ ఘన సన్మానం అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సెక్రటరీ మని ,ట్రెజరర్ కవిత,జాయింట్ సెక్రటరీ సుజాత, కమిటీ మెంబర్స్ సుల్తానా, శ్రీలత, రాధిక లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంపట్టణంలోని స్థానిక ఉర్దూ మీడియం ప్రైమరీ పాఠశాల లోని విద్యార్థులకు అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం ఈ ఓ గుండా కృష్ణమూర్తి మాట్లాడుతూ



అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలురకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ సేవ లో ముందు ఉండటం అభినందనీయం తాను సేవ చెయ్యడమే కాకుండా మిత్రులు శ్రేయోభిలాషులని సేవమార్గంలో ప్రోత్సహిస్తూ వారిని కూడా భాగం చేస్తూన్నారు అని అన్నారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైనారిటీ నాయకులు మజహర్ మొయినోద్దిన్ మాట్లాడుతూ శ్రమ మన ఆయుధం సేవ మన లక్ష్యం అనే నినాదం తో పదిమందిని కలుపుకుపోయే మనస్థత్వం తో అమీర్అలి ఫౌండేషన్ స్థాపించి ఆనారోగ్యం తో భాదపడుతున్న నిరుపేద కుటుంబాలకి చేయూతగా సహాయం అందించటం

రక్త కొరత లేని సమాజం కోసం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు

## సబ్ రిజిస్టర్ కార్యాలయం తరలింపును ఖండిస్తు మహాధర్నా



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తరలింపును ఖండిస్తూ ఇబ్రహీంపట్నం మున్సిపల్ సాగర్ రోడ్డు పైన భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కౌన్సిలర్ బిజెపి రాష్ట్ర నాయకులు ముత్యాల భాస్కర్, నాయిని సత్యనారాయణ గారు పాల్గొని వారు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజలకు వివిధ మండలాల ప్రజలకు అందుబాటులో ఉన్న ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తుక్కుగూడ సమీపంలోని మంఖాలకు తరలించాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ భారీ ధర్నా నిర్వహించారు .